క్లుప్తంగా

కూలిన ఇల్లు



భూపాలపల్లి రూరల్: నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు భూపాలపల్లి మండలంలోని ఆజాంనగర్ గ్రామంలో దివ్యాంగుడు ఈర్ల నర్సయ్యకు చెందిన ఇల్లు ఆదివారం ఉదయం కూలింది. బాధితుడు నర్సయ్యకు పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సన్మానం



కాటారం: గురు పూర్ణిమను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం తమ పూర్వ గురువు జనగామ కరుణాకర్‌రావును ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు కొట్టె సతీశ్, పూర్వ విద్యార్థులు పొన్నం సుమన్, కడారి విక్రమ్, కృష్ణంరాజు, జంగిలి సాయి, పసుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు

భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి పట్టణంలో గణేష్ చౌక్‌లో గొడవ పడుతున్న పలువురు యువకులపై కేసు నమోదు చేసినట్లు సీఐ నరేష్‌కుమార్ ఆదివారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని గణేష్‌చౌక్‌లో రెండు గ్రూప్‌లుగా ఏర్పడి శాంతి భద్రతలకు విఘాతం కల్పించినట్లు తెలిపారు. ఈ మేరకు పస్తం అంజి, గాంధారి శివ, కడవంచి రమేశ్, కోరండ్ల భరత్‌రెడ్డి, కుంట శివలపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వారిని తహసీల్దార్ శ్రీనివాసులు ఎదుట బైండోవర్ చేయడం జరిగిందన్నారు.

పశువుల కాపరి మృతి

పలిమెల: మండలంలోని లెంకలగడ్డకు చెందిన పశువులు కాపరి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం పశువులను మేత కోసమని అడవి సమీపంలోని ఉన్న పొలాల వైపునకు వెళ్లిన లస్మయ్య (55) ఒక్కసారి కుప్పకూలిపోయడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకెళ్లడంతో అప్పటి మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



గణపురం: పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దంపతులు

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి పట్టణం టీ–2 క్వార్టర్స్‌లోని సాయిబాబా దేవాలయంలో ఆదివారం నిర్వహించిన గురుపౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు–పద్మ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ముందుగా వారికి ఆలయ అర్చకులు, కాంగ్రెస్ నేతలు శాలువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. మానవులంతా సత్యం, ధ్యానం, ధర్మంతో కూడిన జీవన గమ్యాన్ని ఏర్పరుచుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

గణపురం: మండలకేంద్రంలోని శ్రీ షిర్డి సాయి బాబా ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబాకు ప్రత్యేక అభి



భూపాలపల్లి రూరల్: ఎమ్మెల్యే దంపతులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

షేకాలు, పూజలు, హారతులు ఆలయ అర్చకుడు నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో చేశారు. ఈ సందర్భంగా ఆలయధర్మకర్త ఎమ్మెల్యే గండ్ర సత్యనారయణరావుపద్మ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనం



మల్హర్: పూలతో అలంకరించిన సాయిబాబా

తరం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలోని షిర్డీ ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాయిబాబా మందిరాన్ని షిర్డీ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన పూలతో ముస్తాబు చేశారు. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబాను దర్శించుకోని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో దత్తత్రేయ, విఘ్నేశ్వర, సరస్వతి దేవతలను విశేష పూజలు చేసి గురుపూజోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

రైతులకు రుణమాఫీతో ఆర్థిక భరోసా



సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు, రైతులు

కాటారం: రైతులకు రుణమాఫీ ఆర్థిక భరోసాను కల్పిస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ శ్రేణులు మండలంలోని దేవరాంపల్లిలో ఆదివారం రైతులతో కలిసి సంబురాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొంత కాలంలోనే రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ చేయడం హర్షనీయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని మరోసారి రుజువైందన్నారు. మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి ఎన్నికల హామీలను నెరవేర్చడం కోసం ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, తెప్పెల దేవేందర్‌రెడ్డి, కొట్టె ప్రభాకర్, వంశీవర్ధన్, మాధవరెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై కోతి దాడి

మంగపేట: వ్యక్తిపై కోతి దాడిచేసి గాయపరిచిన సంఘటన ఆదివారం మండలంలోని కమలాపురంలో చోటుచేసుకుంది. సుభాస్ కాలనీకి చెందిన గోకారపు వరప్రసాద్ తన ఇంట్లో పనిచేస్తున్న క్రమంలో ఇంట్లోకి చొరబడేందుకు వచ్చిన కోతుని అడ్డుకోబోవడంతో అతడిపై తీవ్రంగా దాడిచేసి గాయపరిచింది. కోతి దాడితో బాధితుడి ముఖం కనుబొమ్మలు, నుదుటిపై గాయాలయ్యాయి.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

మహాముత్తారం: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కొత్తగా వచ్చిన పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సతీష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో రైతు బీమా చేసుకున్న రైతులు మార్పులు చేసుకునే వెసలుబాటు ఉందన్నారు. అదే విధంగా గతంలో పాసు పుస్తకాలు వచ్చి ఇంకా బీమా చేసుకోని వారు కూడా చేసుకోవచ్చని తెలిపారు. ఆగస్టు 5లోపు సంబంధిత ఏఈఓ దగ్గరకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

నిల్వ నీరు తొలగింపు



నీటిని తొలగింపజేస్తున్న పంచాయతీ కార్యదర్శి శ్రీధర్

పలిమెల: కురుస్తున్న భారీ వర్షాలకు మండల కేంద్రంలోని ఇళ్ల మధ్యలో పలు ఖాళీ స్థలాల్లో భారీగా వరద నీరు నిలిచిపోవడంతో ఆదివారం పంచాయతీ కార్యదర్శి శ్రీధన్ జేసీబీ సాయంతో నిల్వ నీటిని తొలగించారు. నీరు అలాగే నిలువ ఉంటే దోమలు, ఈగలు వృద్ధి చెందే అవకాశం ఉందనే ఉద్దేశ్యంతో డ్రైయినేజీలు క్లియర్ చేయించి నీటి తొలగింపునకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

హామీలను అమలు చేయాలి



మల్హర్: మాట్లాడుతున్న నాయకులు

మల్హర్: తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు విజ్ఞప్తి చేశారు. మండలంలోని తాడిచర్లలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో టీయూఎఫ్ ఫోరం నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. 250 గజాల స్థలంతో పాటు గుర్తింపు కార్డులు, పెన్షన్లు, హెల్త్, ఉచిత బస్సు పాసులతో పాటు అమరవీరుల కుటుంబాలకు పెన్షన్లు, జార్ఖండ్ తరహాలో ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బోయిన రాజయ్య, మండల అధ్యక్షుడు ముడుతనపల్లి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి బూడిద సతీష్, ఉపాధ్యక్షుడు చొప్పరి రాజు, బండారి యశోద, పార్వతక్క, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం: ఎన్నికల సమయంలో అమరవీరులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని మహదేవపూర్ మండల తెలంగాణ ఉద్యమకారులు అన్నారు. ఆదివారం మహదేవపూర్ మండలంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈనెల 23 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అసెంబ్లీలో ప్రకటన చేయాలన్నారు. ఈ సమావేశంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు సట్ల సత్యనారాయణ, రాష్ట్ర నాయకుడు అయుబుద్దిన్, మండల ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్, మండల సీనియర్ నాయకులు ఆన్కారి ప్రభాకర్, సభ్యులు ఇర్షాద్, జాడి గట్టయ్య, అక్రముద్దీన్, పోత రమేశ్, జనగామ పోశం, కేసర్ సింగ్, తుంగల సమ్మయ్య, వెన్నంపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి, పాఠశాల తనిఖీ



మల్హర్: డీఎంహెచ్‌ఓకు ఫోన్ చేసి సిబ్బంది వివరాలు తెలుకుంటున్న అదనపు కలెక్టర్

మల్హర్: మండలంలోని తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో స్టాఫ్ నర్స్ మినహా ఎవరూ లేక పోవడంతో డీఎంహెచ్‌ఓ మధుసూదన్‌కు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తంచేశారు. హాజరు కాని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మల్లారం కస్తూర్బా గాంధీ పాఠశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ శ్యామ్‌సుందర్, ఎంపీఓ విక్రమ్, రెవెన్యూ, పంచాయతీ, ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాలకు చేరుకోవాలి



కూలిన ఇంటిని పరిశీలిస్తున్న తహసీల్దార్ సత్యనారాయణస్వామి

రేగొండ: ఎడతెరిపి లేని వర్షాల కారణంగా ముంపు ప్రాంతాల వారు, శిథిలావస్థలో ఇళ్లల్లో నివసిస్తున్న వారు ముందస్తుగా పునరావాస కేంద్రాలకు చేరుకోవాలని తహసీల్దార్ సత్యనారాయణస్వామి అన్నారు. ఆదివారం మండలంలోని రామన్నగూడెంతండా, మడ్తపల్లి గ్రామాలలో పర్యటించి, కూలిన, శిథిలావస్థలో ఉన్న ఇండ్లను పరిశీలించారు. అలాగే ముంపు ప్రాంతాలను గుర్తించి వారిని అధికారులు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. అలాగే కొత్తపల్లి(బి)–రామన్నగూడెం ప్రధాన రోడ్డులో రోడ్డుపై విరిగిపడ్డ చెట్లను తొలగించారు. ఆయన వెంట డీటీ రజాక్, జూనియర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దు



మత్స్యకారులతో మాట్లాడుతున్న ఎస్సై గోగికారి ప్రసాద్

టేకుమట్ల: భారీ వర్షాల కారణంగా చెరువుల్లో, మానేరు చలివాగుల్లో వరద ఉధృతి పెరుగుతుంది కావున మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని ఎస్సై గోగికారి ప్రసాద్, ఎంపీఓ గౌడ సురేష్ అన్నారు. ఆదివారం మండలంలోని ముంపు ప్రాంతాలు, మానేరు, చలివాగు, చెరువుల మత్తళ్ల ప్రాంతాలలో నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. వెలిశాల చెరువు మత్తడిలో మత్స్యకారులు చేపలు పడుతుండగా అక్కడికి చేరుకుని వరద ఉధృతికి ప్రమాదాల బారిన పడుతారని అక్కడి నుంచి వారిని పంపించారు. అలాగే మండలంలోని ఆశిరెడ్డిపల్లిలో పేరవేన రవి ఇంటిని పరిశీలించి, వర్షాలకు ఇళ్లు కూలిపోయే ప్రమాదం ఉంది కావున ప్రత్యమ్నయ పునరావాసానికి చేరుకోవాలని సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎడతెరిపి లేని భారీ వర్షాల వల్ల వాగులు, చెరువులు నిండుకుని ప్రవహిస్తుయని ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. చలివాగు వంతెనపై ఉన్న గడ్డర్లపై నుంచి దాటొద్దని అన్నారు. కానిస్టేబుల్ సుమన్, టీఎస్ఎస్పీ కానిస్టేబుల్‌లు ఉన్నారు.

ఎడతెరిపి లేని వాన



మహాముత్తారం మామిడిగూడెం వద్ద రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేసిన ట్రాక్టర్



చిట్యాల: అసంపూర్తి పనులతో బయటకు పోతున్న చెరువు నీరు



కాటారం: నీట మునిగిన పత్తి చేను

జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఆదివారం చెరువులు నిండి పొంగిపొర్లుతున్నాయి. వాగులు పరవళ్లు తొక్కుతూ ప్రమాదకరంగా మారాయి. అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. పంట చేలాల్లో నీరు చేరాయి. పలు చోట్ల ఇళ్లలు నేలమట్టామయ్యాయి. రోజంతా వర్షం రావడంతో ప్రజలు బయటకు రాలేని స్థితిలో ఉండిపోయారు. - సాక్షి నెట్‌వర్క్



చిట్యాల: చిట్యాలలో వర్షానికి కూలిన గోడ



భూపాలపల్లి రూరల్: మోరంచవాగు వద్ద అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ



కాటారం: నస్తూర్‌పల్లిలో కూలిన ఇల్లు



మహాముత్తారం ములుగుపల్లిలో కూలిన ఇల్లు



టేకుమట్ల: ఉధృతంగా ప్రవహిస్తున్న చలివాగు



భూపాలపల్లి రూరల్: ఉధృతంగా ప్రవహిస్తున్న మోరంచవాగు

ధ్వంసమైన రోడ్డు



సుల్తాన్‌పూర్-గోరికొత్తపల్లి రోడ్డు వద్ద వరద ఉధృతి

రేగొండ: కొత్తపల్లిగోరి మండలంలోని సుల్తాన్‌పూర్–కొత్తపలిగోరి ప్రధాన రోడ్డు జంషెడ్‌బేగ్ వద్ద నిర్మాణంలో ఉన్న హైలెవల్ వంతెన వద్ద ఉధృతికి రోడ్డు ధ్వంసమైంది. దీంతో రేగొండ నుంచి గోరికొత్తపల్లికి రాకపోకలు పూర్తిగా స్థంభించాయి.

సొసైటీలో క్రాప్‌లోన్

భూపాలపల్లి రూరల్: జంగేడు సొసైటీలో రుణమాఫీ అయిన రైతులందరికీ మళ్లీ క్రాప్‌లోన్ (రుణాలు) ఇస్తున్నామని, రుణమాఫీ అయిన రైతులకు మళ్లీ తీసుకునే అవకాశాన్ని కల్పించడం జరిగిందని పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉరకలేస్తున్న జంపన్నవాగు



ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం జంపన్నవాగు వరదతో ఉరకలేస్తుంది. మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకండా కురుస్తున్న వర్షాలతో జంపన్నవాగులోకి వరద ఉధృతంగా ప్రవహిస్తుంది. జంపన్నావగు బ్యాటరీ స్టాప్ బిగించే ప్లాట్ ఫాం వరకు వరద ఉధృతి పెరిగింది. గత ఏడాది వరదలను దృష్టిలో పెట్టుకుని మేడారం జంపన్నవాగు పరిసరాల ప్రాంతంలోని వ్యాపారులు అప్రమత్తమయ్యారు. ఆది వారం మేడారంలోని జంపన్నవాగు వరద పరిస్థితులను పస్రా సీఐ రవీందర్, తాడ్వాయి ఎస్సైలు శ్రీకాంత్‌రెడ్డిలు పరిశీలించారు. మేడారం జంపన్నవాగు లోతట్టు గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి



జాకారం- గట్టమ్మ ఆలయాల మధ్య ఉన్న పానేస వాగు వరద ఉధృతిని పరిశీలిస్తున్న మంత్రి

మంత్రి సీతక్క

ములుగు రూరల్: అధిక వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ–శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని జాకారం–గట్టమ్మ ఆలయాల మధ్య ఉన్న పానేస వాగు ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ జాతీయ రహదారి పనుల్లో భాగంగా గట్టమ్మ ఆలయ సమీపంలో చేపడుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆదేశించారు. ప్రజలు అవసరమైతే తప్పా బయటకి రాకూడదని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని తెలిపారు.